ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 05.11.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో కులగణనపై తెలంగాణ PCC ఆధ్వర్యంలో ఈ సాయంత్రం హైదరాబాద్ లో జరిగే సదస్సులో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారు.
2. పత్తి కొనుగోళ్లలో తేమ శాతం సడలింపు కోరుతూ సీసీఐకి లేఖ రాసినట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు తెలిపారు.
3. రేపటి నుంచి మొదలయ్యే సమగ్ర కుటుంబ సర్వే కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తోంది.
4. ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ కు రాష్ట్ర విద్యా శాఖ ఈరోజు నుంచి దరఖాస్తులను స్వీకరిస్తోంది.

**రాహుల్ గాంధీ:**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఈరోజు హైదరాబాద్ కి రానున్నారు. పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు . రేపటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న కులగణనపై మేధావులు , ప్రజలు, వివిధ సామాజిక వర్గాలతో ఆయన సంప్రదింపుల్లో పాల్గొంటారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వెల్లడించింది. వారి నుంచి అభిప్రాయాలను స్వీకరిస్తారని పార్టీ సీనియర్ నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుతం మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఉన్న రాహుల్ గాంధీ ఈ సమావేశం కోసం ఈ సాయంత్రం ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుంచి బోయిన్ పల్లి లోని గాంధీయన్ ఐడియాలజీ కేంద్రంలో జరగనున్న సదస్సుకు హాజరు కానున్నారు. ఈ సాయంత్రమే ఆయన తిరుగు

ప్రయాణం అవుతారు. ఇలా ఉండగా , తెలంగాణ PCC ఆధ్వర్యంలో జరగనున్న కులగణన సంప్రదింపుల సదస్సు ఈ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం అవుతుందని PCC ప్రకటించింది. ముఖ్యమంత్రి A రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు, సీనియర్ నాయకులు అభిప్రాయ సేకరణలో పాల్గొనున్నారు. MPలు, శాసన మండలి, శాసన సభ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు వివిధ కుల సంఘాల ప్రతినిధులు హాజరుకానున్నారు. (MSL)

**పత్తి కొనుగోలు:**

రాష్ట్రంలో నోటిఫై చేసిన ప్రతి జిన్నింగ్ మిల్లూ పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. పత్తి కొనుగోళ్ళపై మంత్రి హైదరాబాద్ లో ఈ ఉదయం మార్కెటింగ్ డైరెక్టర్ ఉదయ్ కుమార్ తో సమీక్షించారు. తేమ శాతం సడలింపుపై కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇప్పటికే లేఖ రాసినట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. వాట్సాప్ చాట్ యాప్ లో రైతుల నుంచి వచ్చే సమస్యలను కలెక్టర్లు, మార్కెటింగ్ అధికారులు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులందరు వాట్సాప్ నంబరు 88972 81111 ద్వారా ఈ సేవలు ఉపయోగించుకుని దగ్గరలోని కొనుగోలు కేంద్రాల వద్దనే పత్తిని అమ్ముకోవాలని సూచించారు. రైతులందరూ తమ పత్తి దిగుబడిని ఆరబెట్టుకొని తేమశాతం 8 నుంచి 12 మధ్యలో ఉండేటట్లు చూసుకోవాలన్నారు. దాని ద్వారా జిన్నింగ్ మిల్లులలో అధిక మద్దతు ధరకు అమ్ముకోవాలని మంత్రి సూచించారు.

(MSL)

**సమగ్ర కుటుంబ సర్వే**

రాష్ట్రంలో రేపటి నుంచి సమగ్ర కుటుంబ సర్వే జరగనుంది. ఈ సర్వే కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి 56 అంశాలు , మొత్తంగా 75 ప్రశ్నలతో ప్రతి కుటుంబం నుంచి సమగ్రంగా సమాచారాన్ని సేకరించాలని ప్రభుత్వం

గణకులకు నిర్దేశించింది. సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను నమోదు చేస్తారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరి ఫోన్ నంబరు , వారు చేసే వృత్తి లేదా ఉద్యోగ వివరాలను సేకరిస్తారు. రాష్ట్రంలో సామాజిక , ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే చేయడానికి శాసనసభ తీర్మానం మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సర్వేకు ప్రణాళికశాఖ నోడల్ విభాగంగా వ్యవహరిస్తోంది. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ సర్వే జరగనుంది. దాదాపు 80 వేల మంది ఉద్యోగులు సర్వేలో పాల్గొంటారు. వీరిలో విద్యాశాఖ నుంచి 48 వేల మంది ఉంటారు. కాగా, జీహెచ్ఎంసీ పరిధిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం రాష్ట్ర ప్రభుత్వం 3 కోట్ల రూపాయలు విడుదల చేసింది. రేపు ఖైరతాబాద్ నియోజకవర్గంలో హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వేను ప్రారంభించనున్నారు.

డెస్క్

**<u>నల్లగొండ-ధాన్యం</u>**

17 శాతం కన్నా తక్కువ తేమతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ అధికారులను ఆదేశించారు. నిన్న రాత్రి నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను చౌహాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం కుప్పలను , తేమశాతాన్ని యంత్రం ద్వారా పరిశీలించి ధాన్యం కొనుగోలుపై రైతులు అధికారులతో మాట్లాడారు. కొనుగోళ్లలో జాప్యం లేకుండా వెంటనే కొనుగోలు చేసేందుకు అవసరమైతే ధాన్యం శుభ్రం చేసే యంత్రాలను మరిన్ని కొనుగోలు చేయాలని సూచించారు.

పీటిసి, నల్లగొండ

**<u>సిరిసిల్ల-సర్వే</u>**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో రేపటి నుంచి సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించడంపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. ఇప్పటికే ఈనెల 1 నుంచి 3వ తేదీ వరకు ఇళ్ల జాబితాను సిద్ధం చేశారు. సర్వే కోసం జిల్లాలో 150 కుటుంబాలకు ఒక ఎన్యూ మరేటర్ వివరాలు సేకరించేలా 13 వందల 80 మందిని నియమించారు.

పీటీసీ, సిరిసిల్ల

<u>యాదాద్రి-సీఎం పర్యటన ఏర్పాట్లు</u>

యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలం సంగెమ్ లో ఈనెల 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో సభ ఏర్పాట్లను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , భువనగిరి, నకిరేకల్ ఎమ్మెల్యేలు అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశము ఈరోజు అధికారులతో కలిసి పరిశీలించారు.

పీటీసీ, యాదాద్రి భువనగిరి

<u>ఖమ్మం-పత్తి రైతు ధర్నా</u>

షరతుల్లేకుండా సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలని కోరుతూ అఖిల భారత ప్రగతిశీల రైతుసంఘం ఆధ్వర్యంలో ఈ ఉదయం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లోని ఈనామ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అరకొరగా దిగుబడి వచ్చిన పత్తిని నిబంధనల పేర కొర్రీలు పెడుతూ సీసీఐ కేంద్రాలలో కొనుగోలు చేయట్లేదని ఖమ్మం జిల్లా ప్రగతిశీల రైతు సంఘం అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు తెలిపారు.

PTC, KMM

<u>హైదరాబాద్-ట్రాఫిక్ సీపీ</u>

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో నేటి నుంచి హెల్మెట్ , రాంగ్ సైడ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు నగర ట్రాఫిక్ అదనపు కమిషర్ పి.విశ్వప్రసాద్

ప్రకటించారు. రాజధానిలో గడిచిన మూడు రోజుల్లో హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతూ ముగ్గురు వాహన చోదకులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. హెల్మెట్ ధరిస్తే క్షతగాత్రులుగా మారే ప్రమాదం 70 శాతం, మృత్యువాతపడే ముప్పు 40 శాతం తగ్గుతుందని విశ్వప్రసాద్ వివరించారు. ఈ నేపథ్యంలోనే నగరంలోని ద్విచక్ర వాహన చోదకులు 100 శాతం హెల్మెట్ ధరించేలా చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. నేటి హెల్మెట్ తో పాటు రాంగ్ సైడ్ డ్రైవింగ్ పైనా దృష్టి పెడుతున్నామని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించని వారికి 200 రూపాయలు, రాంగ్ సైడ్/రాంగ్ రూట్ డ్రైవింగ్‌కి 2 వేల రూపాయలు జరిమానా విధిస్తామని తెలిపారు.

డెస్క్

<u>ప్రార్థనా స్థలాలు:</u>

రాష్ట్రంలో ప్రార్థనా స్థలాలపై వరుస దాడులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ, ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని ప్రకటించాలని విశ్వ హిందూ పరిషత్ డిమాండ్ చేసింది. VHP జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్ ఒక ప్రకటనలో ఈ విషయం ప్రస్తావిస్తూ , ప్రార్థనా స్థలాలపై దాడులకు పాల్పడుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈరోజు హైదరాబాద్ వస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇలాంటి దాడులపై తమ పార్టీ వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు.

(MSL)

**<u>టెస్-దరఖాస్తు</u>**

రాష్ట్ర విద్యా శాఖ నిన్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నోటిఫికేషన్ విడుదల చేయటంతో ఈ రోజు నుంచి దరఖాస్తులను స్వీకరిస్తోంది. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి 20 వరకు తెలుగు , ఇంగ్లిష్, ఉర్దూ భాషల్లో టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. అభ్యర్థులు విద్యాశాఖ అధికారిక వైబ్ సైడ్ **schooledu.telangana.gov.in** నుంచి మరిన్ని వివరాలు పొందవచ్చు. కాగా , ఈ ఏడాది

ఇప్పటికే ఒకసారి ప్రభుత్వం టెట్ పరీక్షలు నిర్వహించి , DSC ద్వారా దాదాపు 11 వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేసిన విషయం తెలిసిందే.

MSL

**ఆసిఫాబాద్-ఎమ్మెల్యే దీక్ష**

ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ రేంజ్ పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామస్థులపై దాడి చేసిన అటవీ శాఖ సిబ్బందిని సస్పెండ్ చేయాలంటూ సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు సిర్పూర్ రేంజ్ కార్యాలయం ఎదుట చేస్తున్న నిరాహార దీక్ష రెండో రోజు కూడా కొనసాగింది. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఏడుగురు అడవి పందిని వేటాడి చంపారంటూ వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సిబ్బందిపై చర్యలు తీసుకునే వరకు దీక్ష విరమించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)

**BRS-రాహుల్:**

కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల్లో పది శాతానికి కూడా నోటిఫికేషన్లు ఇవ్వలేదని BRS పార్టీ ఆరోపించింది. ప్రజాపాలన అని చెప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు యువతపై దారుణంగా వ్యవహరించిందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు T హరీష్ రావు ఆరోపించారు. హైదరాబాద్ వస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గతంలో కలిసిన ప్రదేశం... అశోక్ నగర్ లోనే యువతను , ఉద్యోగార్థులను కలుసుకుని వారి బాధలు వినాలని డిమాండ్ చేశారు. గత పది నెలల కాలంలో నిరుద్యోగ భృతి , 5 లక్షల రూపాయల యువ వికాసం పథకం లాంటి హామీల అమలు ప్రస్తావనే ప్రభుత్వం చేయలేదని ఆరోపించారు.

MSL

**కామారెడ్డి-ధాన్యం కొనుగోళ్లు**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని , రైతులకు ప్యాడి క్లీనర్స్ అందుబాటులో ఉంచాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల